అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 15 మార్చి 2025 పేజీలు : 04

# చూసిన కనులదే భాగ్యం..మొక్కిన చేతులు ధన్యం..!

- కళ్యాణోత్సవం, రథోత్సవానికి విశేషంగా తరలివచ్చిన భక్తులు
- వైభవంగా చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు


విశేషాలంకరణలో శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి


స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు


కళ్యాణోత్సవానికి పెద్దఎత్తున హాజరైన భక్తులు

**తాడిపత్రి, మార్చి 14, ప్రభాతవార్త:** యాడికిలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి నిర్వహించిన కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూలతో స్వామివారి గర్భగుడి ముంగిట చేసిన పుష్పాలంకరణభక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి మంటపంలో నిర్వహించిన కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులు స్వామివారి కళ్యాణంతిలకించి పులకించిపోయారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తుల మధ్యన ఆలయ ప్రధానార్చకులు హరిక్రిష్ణశర్మ ఆధ్వర్యంలో మంగళధారణగావించారు. అనంతరం స్వామివారి రథం ముంగిట ప్రత్యేక హోమం నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వాములను రథంలో ఆసీనులను చేశారు. రథోత్సవం ముంగిట ప్రత్యేక మంగళ వాయిద్యకారులు, ఆకట్టుకునే వేషధారణలోని కళాకారులు తమనైపుణ్యాలను ప్రదర్శిస్తూ ముందుకు సాగారు. మడుగుతేరు వరకు, ఆ తర్వాత కూడా మండుతున్న ఎండను సైతం లెక్కచేయకరథోత్సవాన్ని రమణీయంగా నిర్వహించారు. చూసిన కనులదే భాగ్యమని, మొక్కిన చేతులే ధన్యమని భావించిన భక్తులు రథోత్సవంలోఆద్యంతం ఉత్సాహంగా పాల్గొన్నారు. తేరు మిద్దె నుంచి బయలుదేరిన స్వామివారు కెనరాబ్యాంకు, పాతపోలీసు స్టేషన్, వేములపాడురోడ్డు, లాలాల వీధి, వైశ్యావీధి, పెద్దమ్మ కట్ట, ప్రధానరహదారి గుండా తిరిగి తేరుమిద్దె వద్దకు చేరుకున్నారు. చీకటి పడటంతో దివిటీలవెలుగుల్లోనూ దివ్యమంగళుడు భక్తులకు దర్శనమిచ్చాడు. కళ్యాణోత్సవం, రథోత్సవం ప్రశాంతంగా ముగియడంతో అటు నిర్వాహకులు,ఇటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. గతవారం రోజులుగా వివిధ వాహన సేవల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చిన చెన్నకేశవస్వామి,17న జరిగే శయనోత్సవంతో సేదతీరనున్నాడు.


అశేష జనవాహిని మధ్య సాగిన రథోత్సవం


రాత్రి వరకు పట్టణవీధుల్లో ఊరేగుతున్న చెన్నకేశవుడు


రథోత్సవం ముంగిట ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వేషధారులు




# రాయదుర్గంలో వైసీపీకి భారీ షాక్...

- 29మంది ప్రజా ప్రతినిధులు రాజీనామా...- ఏమి కారణాలు లేకుండా, సమాచారం ఇవ్వకుండా సస్పెండ్ చేయడం ఏమిటి.. - మెట్టును తప్పిస్తేనే పార్టీకి మనుగడ... - మెట్టు గోవిందరెడ్డి తెలుగుదేశంలో కుమ్మక్కైనట్లు అనుమానం ఉంది. - 24ఎన్నికల్లో మెట్టు అసమర్థత వల్లే భారీ మెజార్టీతో ఓడాం - రాజీనామా చేసిన నాయకులు...


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు.

**రాయదుర్గం, మార్చి 14 ప్రభాతవార్త :** రాయదుర్గం వైయస్ఆర్‌సిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. ఏకంగా 29మంది ప్రజా ప్రతినిధులతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో 12మంది రాయదుర్గం మున్సిపాలిటి కౌన్సిలర్లు, హీరేహాళ్, బొమ్మనహాళ్ మండలాల్లో వైసీపీ పార్టీకి చెందిన 15మంది సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం రాయదుర్గం పట్టణంలో ఓ నాయకుడి ఇంట్లో విలేఖర్ల సమావేశం నిర్వహించి తమ ఆవేదన రాజీనామాకు దారితీసిన కారణాలపై వివరించారు. ఈ సందర్భంగా మాజీ మండలాధ్యక్షుడు వన్నూరుస్వామి మాట్లాడుతూ 2009' నుండి ఇప్పటి వరకు పార్టీనే ప్రాణంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేశామని, అయితే ఏమి కారణాలు లేకుండా సస్పెండ్ చేసినట్లు సాక్షి పత్రికలో రావడం దురదృష్టకరమన్నారు. 2024 ఎన్నికల్లో మెట్టు అసమర్థతతోనే భారీ మెజార్టీతో ఓడిపోయినట్లు అన్నారు. ప్రస్తుతం రాజీనామా చేస్తున్న ప్రజా ప్రతినిధులంతా నిజమైన కార్యకర్తలేనని, మెట్టుకి భజన చేస్తున్నవారంతా అసలైన వైసీపీ కార్యకర్తలు కాదన్నారు. 2019లో మెట్టు గోవిందరెడ్డి టిడిపి నుండి వైసిపిలోకి వచ్చి ఏనాడు పార్టీ కోసం పనిచేసింది లేదన్నారు. మెట్టును తొలగిస్తేనే పార్టీకి భవిష్యత్తు అని అన్నారు. తాము వైసీపీ పార్టీకి వ్యతిరేకం కాదని, ఎప్పుడు జగన్ వెంటే ఉంటామని, అయితే రాయదుర్గంలో సమన్వయకర్తగా ఉన్న మెట్టు గోవిందరెడ్డిని తప్పించాలని వారు అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో మెట్టుకు వ్యతిరేకంగా ప్రతి గ్రామంలోను ప్రచారం నిర్వహిస్తామన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఏనాడు పరామర్శించలేదని, అందకు ఉదాహరణ మెచ్చిరి, కళ్యం గ్రామాల కార్యకర్తల పరిస్థితే నిదర్శనమన్నారు. మెట్టు గోవిందరెడ్డి ఈ మధ్యనే తరుచు తెలుగుదేశం ముఖ్య నాయకులతో సమావేశం కావడం అనుమానాలు వ్యక్తమౌతున్నాయని అన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వలీబాష, శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు శ్రీనివాసురెడ్డి, డిష్ గోవిందు, బండి అజయ్‌లు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి ఛైర్మెన్ పదవిలో ఉన్న పోరాళ్ల శిల్పను తప్పించి ముస్లీం మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని మెట్టు గోవిందరెడ్డిని సంప్రదిస్తే దుర్భాషలాడినట్లు వలీబాష పేర్కొన్నారు. ఛైర్మెన్‌పైన అవిశ్వాసతీర్మాణం పెడతామని వారు పేర్కొన్నారు. మాతోపాటు 12మంది పట్టణ కౌన్సిలర్లు వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఛైర్మెన్‌కు వ్యతిరేకంగా ఉన్న మా వార్డుల్లో నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి పనులు జరగలేదని, మున్సిపల్ సమావేశ యజెండాలు కూడా ఛైర్మెన్ ఇంట్లో జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. బొమ్మనహాళ్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని బ్రతికించాలంటే మెట్టు గోవిందరెడ్డిని తప్పించాలని, అధిష్టానాన్ని కోరుతున్నట్లు ప్రకటించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కౌన్సిలర్లను, నాయకులను సస్పెండ్ పై మెట్టు గోవిందరెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా అధిష్టానం నిజా నిజాలు తెలుసుకొని రాయదుర్గంలో పార్టీని బ్రతికించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో పాటు రాజీనామాకు సిద్ధపడ్డ సర్పంచులు, ఎంపిటిసిలతో పాటు 50మంది దాక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం కోసం ట్యూటర్లు ఎదురుచూపులు...!

- ఒక్కో ట్యూటర్‌కు నెలకు రూ.1500 గౌరవ వేతనం - నాలుగు సబ్జెక్టులకు నలుగురు ట్యూటర్లు ఏర్పాటుకు అనుమతి - సోషల్ వెల్ఫేర్‌లో ఆరు నెలలు, బీసీ వెల్ఫేర్‌లో 17 నెలలుగా పెండింగ్ - ప్రతి నెల సక్రమంగా చెల్లించకపోవడంతో మానుకుంటున్న వైనం - తెలిసినా పట్టించుకోని ఆయా సంక్షేమశాఖ ఉన్నతాధికారులు


ఎస్సీగర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ట్యూటర్


బీసీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ట్యూటర్లు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ట్యూటర్లను ఏర్పాటు చేసుకోవడానికి ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. అయితే ఆ ట్యూటర్లకు ఇచ్చే అరకొర గౌరవ వేతనంను సక్రమంగా చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. దీంతో చాలా చోట్ల పలువురు ట్యూటర్లు హాస్టల్స్‌కు వెళ్లకుండా మానుకోవడం గమనార్హం.

అనంతపురం జిల్లా ఎస్సీ-21 ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో 378 మంది, ఎస్టీ-3 ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో 78 మంది, బీసీ-38 ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో 647 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. పదో తరగతి విద్యార్థులకు గణితం, హింది, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టులకు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు, తిరిగి సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి రాష్ట్ర ఉన్నతాధికారులు ఒక్కో హాస్టల్‌కు నలుగురు ట్యూటర్లు చొప్పున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారు. మూడు వెల్ఫేర్స్‌లో దాదాపు 428 మంది ట్యూటర్లు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో ట్యూటర్‌కు నెలకు గౌరవ వేతనం రూ.1500లు చెల్లిస్తున్నారు. అయితే సోషల్ వెల్ఫేర్‌లో ఈ విద్యా సంవత్సరంలో సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఆరు నెలలుగా, ఎస్టీ వెల్ఫేర్‌లో గత ఐదేళ్లుగా, బీసీ వెల్ఫేర్‌లో గత విద్యా సంవత్సరం సెప్టెంబర్ నుండి ప్రస్తుత విద్యా సంవత్సరం ఫిబ్రవరి వరకు 17 నెలలుగా గౌరవ వేతనం చెల్లించలేదు. ప్రతి నెల సక్రమంగా గౌరవ వేతనం చెల్లిస్తే...ఆ నలుగురు ట్యూటర్లు సక్రమంగా వచ్చి ఆయా సబ్జెక్టులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేస్తారు. ఇచ్చేదే అరకొత గౌరవ వేతనం. అది కూడా కొన్ని నెలలు తరబడి చెల్లించకపోవడంతో పలు హాస్టల్స్‌లో ఒకరు, ఇద్దరు చొప్పున హాస్టల్స్‌కు వెళ్లడం మానుకుంటున్నారు. దీంతో కొన్ని హాస్టల్స్‌లో ఇద్దరు ట్యూటర్లే రెండు చొప్పున నాలుగు సబ్జెక్టులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అయినా కూడా ఉన్నతాధికారులు సకాలంలో గౌరవ వేతనం చెల్లించకపోవడంతో సొంత డబ్బులతోనే ఆటోలో, బైకులో వెళ్లి వస్తున్నారు. ఈ విషయం ఆయా మిగతా 3 లో...

# పరిటాల వారి ఇంట హోలీ సందడి

రంగులు చల్లుకుంటూ సందడిగా గడిపిన పరిటాల సునీత, శ్రీరామ్



**అనంతపురం, మార్చి 14, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురంలో పరిటాల వారి ఇంట హోలీ పండుగ సందడి కనిపించింది. నిత్యం ప్రజల మధ్య, రాజకీయాలతో బీజీ బీజీగా గడిపే ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హోలీ పండుగ జరుపుకుంటూ సంతోషంగా గడిపారు. ఉదయం అరవింద్ నగర్ లోని తమ నివాసంలో కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి పండుగ జరుపుకున్నారు. రంగులు చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పరిటాల రవీంద్ర, పరిటాల అమైరా రవీంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ నానమ్మ అయిన పరిటాల సునీతకు రంగులు చల్లుతూ కేరింతలు కొడుతూ కనిపించారు. సునీత కూడా తన మనవడు, మనవరాలుకు రంగులు చల్లుతూ సంతోషంగా గడిపారు. పరిటాల శ్రీరామ్ కూడా తన చుట్టూ ప్రతి రోజు కనిపించే అనుచరులకు రంగులు చల్లుతూ ఆనందంగా కనిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఆకాంక్షించారు.ˇకామ దహనం చేసి రంగులు చల్లుకుని, ఆనందం పంచుకుని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.



# జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

- అలరించిన తండ్రీకొడుకుల స్టెప్పులు - పట్టణ పురవీధుల్లో రంగులు చల్లుతూ సందడి చేసిన ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్


హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిలు



**తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త**

మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జె.సి పార్క్ వద్ద పాఠశాలలు, కళాశాలల విద్యార్థినిలు, 10 సంవత్సరాలలోపు బాలురులతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఓన్లీ ఫర్ గర్ల్స్ పేరుతో హైస్కూల్, కళాశాలల విద్యార్థినిలతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నృత్యాలు చేశారు. తండ్రీకొడుకుల నృత్యాలు యువతను ఆకట్టుకున్నాయి. నార్త్ ఇండియాకు చెందిన యువతులు జె.సి పార్క్ వద్దకు వచ్చి కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి చేసిన డాన్స్ హోలీ వేడుకల్లో హైలెట్‌గా నిలిచింది. అనంతరం మున్సిపల్‌చైర్మన్, ఎమ్మెల్యే ఒకే జీపులో హ్యాపీ హోలీ అంటూ రంగులు చల్లుకుంటూ పట్టణ పురవీధుల్లో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాల కార్పోరేషన్ డైరెక్టర్ కమలమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

-9 నెలల కాలంలోనే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
-తాడిపత్రిలో గ్రానైట్ పరిశ్రమ తిరిగి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం
-రాష్ట్ర వాణిజ్య, భారీ పరిశ్రమలశాఖామంత్రి టి.జి. భరత్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టి.జి భరత్

**తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 9 నెలల కాలంలోనే రాష్ట్రానికి 8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని రాష్ట్ర వాణిజ్యం, భారీ పరిశ్రమల శాఖామంత్రి టి.జి. భరత్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రానికి భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, వచ్చిన పరిశ్రమలకు సంబంధించి సమస్యలు రాకుండా వుండడానికి ప్రతి పరిశ్రమకు ఒక ప్రత్యేక అధికారిని నియమించమని చంద్రబాబు ఆదేశించారన్నారు. అనంతపురం జిల్లాలో ఇదివరకే వచ్చిన ఆజాద్, సోలార్ పరిశ్రమలు సమస్యలతో ప్రారంభానికి నోచుకోకుండా వుండడంతో వాటి సమస్యలు తొలగించి అవి ప్రారంభించేలా చేశామని ఆయన తెలియచేశారు. మా ప్రభుత్వం చెప్పిన విధంగా 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని, తాడిపత్రిలో గ్రానైట్ పరిశ్రమ ఎందుకు మూతపడిందో విచారించి అవి తిరిగి ప్రారంభమయ్యేలా చేస్తామని మంత్రి టి.జి భరత్ అన్నారు. అనంతరం జె.సి నివాసంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డితో మంత్రి టి.జి భరత్ పలు విషయాలపై చర్చించారు.


జె.సి నివాసంలో మంత్రి టి.జి భరత్

# నాటు సారా నిర్మూలనకు సహకరించాలి




మాట్లాడుతున్న జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

కంబదూరు, మార్చి 14, ప్రభాతవార్త

గ్రామాల్లో నాటు సారా నిర్మూలనకు గ్రామస్తులందరూ సహకరించాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. శుక్రవారం కంబదూరు మండలం నూతిమడుగు , రాళ్ల అనంతపురం గ్రామాలలో నవోదయం 2 కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలనపై గ్రామస్తు



గ్రామ సభకు హాజరైన ప్రజలు

లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాటు సారా తయారీ వలన కలిగే నష్టాలు గూర్చి ప్రజలకు వివరించారు. నాటుసార క్రయవిక్రయాలకు పాల్పడడం నేరమని తెలియ జేశారు. సారావలన ఆరోగ్యం పాడు చేసుకోకుండా కుటుంబాలను కాపాడుకో వాలని సూచించారు. అనంతరం నాటు సారా తయారీ మానుకోవాలని కళాజాత నాయకుడు తరిమెలరాజు బృందం పాటలతో అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ జయనాథ్ రెడ్డి, కంబదూరు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సర్పంచ్ లు రాజగోపాల్, అమర్ ,వీఆర్వో సూర్యనారాయణ , ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

కంబదూరు, మార్చి 14, ప్రభాతవార్త



మృతుని ఫైల్ ఫోటో

వరి పొలంలో ప్రమాదవశాత్తు వ్యక్తి కిందకు పడి మృతి చెందిన ఘటన కంబదూరు మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల మేరకు కంబదూరు కు చెందిన అజయ్ కుమార్ (35) అనే వ్యక్తి నిన్నటి రోజు సాయంత్రం దినచర్యలో భాగంగా వరి పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి మద్యం సేవించి పొలం పనులు చేస్తుండగా కాలుజారి కింద పడడంతో బురద నీటిలో ఊపిరాడక అతను మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. అతను ఆచూకీ కోసం వెతికిన కుటుంబ సభ్యులు విషయం తెలుసుకొని బోరున విలిపించారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి కొద్ది నెలల క్రితం వివాహం అయినట్లు పోలీసులు తెలిపారు.

# ప్లాస్టిక్ నిషేధం పై గ్రామసభలు నిర్వహించండి

కంబదూరు, మార్చి 14, ప్రభాతవార్త



ఎంపీడీవో గూడన్న

ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచంద్ర ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండల వ్యాప్తంగా నేడు అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో గ్రామసభలు నిర్వహించాల ని కంబదూరు ఇన్ ఛార్జ్ ఎంపీడీవో గూడన్న అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సమావేశాలు ,ర్యాలీలు నిర్వహించి ప్లాస్టిక్ వాడటం వల్ల తలెత్తే అనారోగ్యాల గూర్చి ప్రజలకు వివరించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను ఉపయోగిస్తే ప్రభుత్వం విధించే జరిమానా గూర్చి కూడా ప్రజలకు తెలియజేయాలని అధికారులను కోరారు.

# వినియోగదారుల రక్షణ చట్టం గురించి ప్రజల్లో అవగాహన అవసరం

రాయదుర్గం రూరల్, మార్చి 14 ప్రభాతవార్త:



బి ఎం నాదల్ ఫైల్ ఫోటో

వినియోగదారులకు హక్కుల చట్టం పట్ల అవగాహన అవసరమని మన భారత ప్రభుత్వం 1989 మార్చి 15ని వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మనం ప్రపంచ వినియోగదా రుల దినోత్సవాన్ని మార్చి 15న జరుపుకుంటు న్నాం. వినియోగదారుల రక్షణ చట్టాలను, హక్కులను సంరక్షించే ఉద్దేశంతో కోసం శాసనం ద్వారా అమోదించారు. ఈ చట్టం వినియోగదారు లకు అన్నిరకాల మోసాలు మరియు అవకతవకల నుండి రక్షణకు కల్పించి పరిష్కారం, నివారణ మార్గం ద్వారా వారికి నష్టపరిహారం అందించడంలో తోడ్పాటుఅందిస్తుంది. ఈచట్టం వినియోగదా రులకుఎలాంటి వ్యయప్రయాసాలు త్వరితగతిన న్యాయాన్ని కల్పిస్తుందని న్యాయాన్నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త రాయదుర్గం బి ఎం నాదల్ పేర్కొన్నారు. వస్తువులు కొనుగోలు చేసే వినియోగదారులు తినే ఆహారం నుంచి తీసుకునే బట్టలు వరకు అన్నీ కల్తీలతో వినియోగదారులను మోసపోతూనే ఉన్నారు. ఒకడబ్బు నష్టపోవడం బాధాకరమని తినే ఆహారం కల్తీలవల్ల రోగులవుతున్నారు. రైతులకు ఇచ్చే విత్తనాలు, ఎరువుల్లో కల్తీల వల్ల అన్నదాతలు బలిఅవుతున్నారు. దీనికి అడ్డుకట్ట వేయాలంటే ముందుగా వినియోగదారులు సమాచారం పొందేహక్కు గురించి తెలుసుకోగలిగితే ఇటువంటి మోసాలనుంచి రక్షణ పొందవచ్చు. వినియోగదారులకు రక్షణగా తూనీ కొలతల శాఖలు కలుషిత ఆహార నియంత్రణ విభాగాలు, ఫిర్యాదులో పరిష్కరించటానికి వినియోగదారుల చట్టం అందుబాటులో ఉన్నాయి. అయితే వీటిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన అవసరమని బి ఎం నాదల్ తెలియజేశారు. వ్యాపార వర్గాలు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని వ్యాపారానికి వినియోగదారులు ఎంత అవసరమో వినియోగదారుడికి వ్యాపారం కూడా అంతే అవసరమని, వ్యాపార వర్గాలు సామాజిక బాధ్యత కలిగిఉండాలని, తాము కూడా ఒక వినియోగదారుడినని గుర్తిస్తూ మోసపూరిత ఘటనలు తమ వ్యాపారంలో జరగకుండా చూడాలని అలాగే వినియోగదారుడికి సరైన న్యాయం జరిగినప్పుడు వినియోగదారుల ఫోరంలో తప్పనిసరిగా ఫిర్యాదు చేయడానికి సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ తెలిపారు. వస్తువుల కొనుగోల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, కొన్న వస్తువుకు బిల్లు తీసుకోవాలని, ఐఎస్ఐ మార్క్ కలిగిన ఇస్తువులను ఎంపిక చేసుకోవవాలని, తూనికలు కొలతల విషయంలో కూడఆ జాగ్రత్త వహించాలని, వస్తు సేవలన్నీ పాటించినప్పుడు ఎదైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయడం ద్వారా నష్టపరిహారం పిందవచ్చని తెలిపారు. నిజజీవితంలో ఇటువంటి ముఖ్య అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు మన చుట్టూ ఉన్నవారికి కూడా చైతన్యవంతులుగా చేయడం సామాజికంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని సామాజిక కార్యకర్త రాయదుర్గం బి ఎం నాదల్ తెలిపారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్ మార్చి 14 ప్రభాతవార్త



అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్

చిలమత్తూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం సందర్భంగా శుక్రవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్ రావులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సేవలో పాల్గొన్నారు మొదట స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ అనంతరం బ్రహ్మరథోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిలమత్తూరు టిడిపి నాయకులు పలువురు మున్సిపల్ చైర్మన్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, టిడిపి నాయకులు దుర్గా నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైదిక హోమం

హిందూపురం టౌన్ మార్చి 14 ప్రభాతవార్త



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని శ్రీ వివేకానంద యోగా కేంద్రం నందు పౌర్ణమి, హోలీని పురస్కరించుకొని శనివారం వైదిక హోమం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హోమం చేయడం వల్ల పంచభూతాలు శుద్ధి చేయబడి పంచభూతాలతో నిర్మితమైన శరీరాలకు ఆయుషు ఆరోగ్యము సమకూరుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్, బద్రి నారాయణ, రమేష్, శంకరప్ప, వెంకటేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళను రక్షించిన పోలీసులు

హిందూపురం టౌన్ మార్చి 14 ప్రభాతవార్త



మహిళను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

వెస్ట్ బెంగాల్ కు చెందిన ఓ మతి స్థిమితం లేని మహిళను హిందూపురం పోలీసులు శుక్రవారం రక్షించి ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు వెస్ట్ బెంగాల్ ప్రాంతా నికి చెందిన పూజిత అనే మతిస్థిమితం లేని మహిళ ఇంటి నుంచి బయటకు వచ్చేసి భువనేశ్వర్ రైల్వే ఎక్కి బెంగళూరు వైపు వచ్చింది ట్రైన్ కంపార్ట్మెంట్లో పక్కనే ఉన్న బెంగళూరుకు చెందిన వారి సెల్ ఫోన్ తీసుకొని వారి బంధువులతో ఫోన్లో మాట్లాడింది ఆ ప్రయాణికుడు పూజిత హిందూపురం రైల్వేస్టేషన్లో దిగినట్లు భర్త సుమన్ రాయ్ కు తెలిపాడు దీంతో భర్త వెంటనే వెస్ట్ బెంగాల్ ఎస్పీని కలిసి సమస్యను వివరించారు దీంతో వెస్ట్ బెంగాల్ ఎస్పీ సత్యసాయి జిల్లా ఎస్పీని సంప్రదించి మహిళ ఆచూకీ కనుగొనాలని కోరారు వెంటనే సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న హిందూపురం పోలీసులను అప్రమత్తం చేశారు రెండవ పట్టణ సిఐ కరీం, ఒకటో పట్టణ ఎస్సై శ్రీధర్, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు హిందూపురం రైల్వే స్టేషన్ సమీపంలోని ట్రాక్ వద్ద ఓ మహిళ ఉన్నట్లు కనుక్కొని వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు ఆమెను పూజితగా గుర్తించి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు ఈ విషయాన్ని భర్త సుమన్ రాయ్ కి తెలపగా వెంటనే వారు ఇక్కడికి వచ్చారు భర్త కుటుంబ సభ్యులకు ఆమెను హిందూపురం పోలీసులు సురక్షితంగా అప్పగించారు ఉచితంగా సురక్షితంగా అప్పగించడంతో బాధితులు హిందూపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళను రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించిన హిందూపురం పోలీసులను జిల్లా ఎస్పీ రత్న అభినందించారు.

# 22 పాఠశాలలకు 200 మంచినీటి క్యాన్లు ఆనంద్ ఫౌండేషన్ వితరణ

హిందూపురం మార్చి 14 ప్రభాతవార్త



క్యాన్లు అందిస్తున్న ఆనంద్

ఆనంద్ ఫౌండేషన్ అధ్యక్షులు వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్ ఆధ్వర్యంలో హిందూపురం మండలం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న 22 ప్రభుత్వ హైస్కూళ్లు, ప్రాథమిక పాఠశాల లకు 200 మంచినీటి క్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు. వేసవి దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల తాగునీటి దాహార్తి తీర్చేందుకు ఈ సౌకర్యం కల్పించినట్లు ఈ సందర్భంగా ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, టిడిపి మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల మధ్య రంగుల పండుగ 'హోలీ'

-రంగులు చల్లుకొంటూ చిన్నా పెద్ద కేరింతలు

-కరువు కారణంగా తండాల్లో జరుగని వేడుకలు

ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త



రంగులు చల్లుకొంటున్న పిల్లలు

రంగుల పండుగ హోలీ శుక్రవారం ఉరవకొండ పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆనందోత్సవాల మధ్య జరిగింది. చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఎంతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. వసంత ఋతువు ఆగమనానికి చిహ్నంగా ఈ పండుగను ప్రతి ఏడాది పాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. రాక్షస రాజైన హిరణ్యకశిపుడు బ్రహ్మ వరంతో విష్ణుమూర్తి మీద కోపంతో హద్దులు మరచి దేవతలను, మునులను అనేక రకాలుగా హింసిస్తాడు. దీంతో విష్ణుమూర్తి ప్రభావముతో హిరణ్యకశిపుడికి ప్రహ్లాదుడు జన్మిస్తాడు. ప్రహ్లాదుడు ఎపుడూ తనశత్రువైన విష్ణువుని ధ్యానించడం ఇష్టంలేని హిరణ్యకశిపుడు అనేక రకాలుగా చంపాలని ప్రయత్నించి విఫలమవుతాడు. దీనితో తన చెల్లెలైన బ్రహ్మరాక్షసి హోళికను ప్రహల్లాదున్ని చంపడానికి పంపుతాడు. ప్రహ్లాదుడు తనను రక్షించమని విష్ణుమూర్తిని వేడుకోగా విష్ణువు ప్రభావంచేత హోళిక మరణిస్తుంది. హోళిక మరణించినందుకు గుర్తుగా ఆనందోత్సహాలతో హోలీ పండుగను జరుపుకొంటారు. కరువు పరిస్థితుల కారణంగా తండాల్లో గిరిజనులు పండుగను జరుపుకోలేదని తెలుస్తోంది.

# నమో నారసింహాయా..

-వైభవంగా నారసింహుడి రథోత్సవం

-మార్మోగిన గోవింద నామస్మరణ

-సిఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

చిలమత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



భక్తజనసందోహం నడుమ స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నమో నారసింహాయా అంటూ గోవింద నామస్మరణతో మార్మోగుతూ శుక్రవారం కనుమ భూనీళా సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుండే సుప్రభాత సేవతో మొదలుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. వేదమంత్రాల నడుమ చిలమత్తూరు పురవీధుల గుండా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. రథంపై ఉత్సవ మూర్తులను వుంచి



టిడిపి నాయకుడు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

రథాన్ని గోవిందా.. గోవిందా, జైశ్రీరామ్ నామస్మరణతో యువకులు ఉత్సాహంగా రథాన్ని లాగారు. దీంతో కోలాహలం మధ్య సందడి వాతావరణం నెలకొంది. రథోత్సవాన్ని తిలకించేందుకు మండలం నుండే కాకుండా పొరుగు రాష్ట్రం కర్ణాటక నుండి పెద్దఎత్తున భక్తులు హాజరుకావడంతో మండల కేంద్రం భక్తజన సంద్రంగా మారింది. మహిళలు రథం చక్రాలకు కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఎండ తీవ్రత అధికంగా వుండడాన్ని గమనించిన సర్పంచు సంధ్య ఆధ్వర్యంలో రోడ్డుపై ట్యాంకర్లతో నీళ్ళను వేయించి రథం లాగేందుకు అణువుగా ఏర్పాట్లు చేశారు. రథోత్సవంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ జనార్దన్, ఎస్ఐ మునీర్అహమ్మద్లు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, హిందూపురం మున్సిపల్చైర్మన్ రమేష్, నాగరాజు, టిడిపి మండలాధ్యక్షుడు రంగారెడ్డి, సర్పంచు సంధ్య, నాగరాజుయాదవ్, నందీశ్, అశ్వర్థప్ప, లక్ష్మినారాయణయాదవ్, ఆలయ ధర్మకర్త సుంకు సుధాకర్, ఆలయ ఆయగాళ్ళు, స్థానిక టిడిపి నాయకులు, మండల అధికారులతో పాటు సిఐ జనార్దన్, ఎస్ఐ మునీర్అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

**వెల్లివిరిసిన సేవాభావం :** రథోత్సవం సంధర్భంగా సేవాభావం వెల్లివిరిసింది. టిడిపి నాయకుడు లక్ష్మినారాయణయాదవ్, రాయలసీమ బలిజ సంఘం, వేమనరెడ్డి సంఘం, 1981-82 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో విడివిడిగా అన్నదాన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. దీంతో పాటు కొంత మంది దాతలు మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లతో పాటు శీతల పానీయాలను భక్తులకు అందచేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

లేపాక్షి, మార్చి 14 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో శుక్రవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం కన్వీనర్ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాణ సంచా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ జనసేన పార్టీ రాబోయే కాలంలో రాష్ట్రంలో మహాశక్తిగా ఆవిర్భవిస్తుందన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వానికి పవన్కళ్యాణ్ రక్షణగా నిలిచారన్నారు. ఆయన నిజాయితీగల మహా నాయకుడు అన్నారు. పవన్కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మరింత బలపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి నాడు... జిల్లాస్థాయి ఎడ్ల బండ్ల పోటీలు

-ఆలయ ధర్మకర్త శంకర్లాల్నాయక్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీల నిర్వహణ -ఏప్రిల్ 6న జరగబోవు నవమి నాటి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు

గోరంట్ల, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని కరావులపల్లి తాండ సమీపంలో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా జరుగుతున్న శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జరిగే ప్రత్యేక వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయిలో ఎడ్ల బండ్ల పోటీ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త శంకర్లాల్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కరావలపల్లి తాండాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో శంకర్లాల్నాయక్తో పాటు గంపల రమణారెడ్డి, పాలే జయరాంనాయక్, రాజేష్నాయక్, నాగేనాయక్, చింతా రామచంద్రారెడ్డి, వాసునాయక్, రవినాయక్, వెంకటశివారెడ్డి, కన్నారెడ్డి, ముసలిరెడ్డి, ఖాజాపురం నారాయణస్వామి, చింతా భాస్కర్రెడ్డి, టీచర్ శివయ్య, తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శంకర్లాల్నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 న జరగబోవు ఎడ్లబండ్ల పోటీల కార్యక్రమాలతో పాటు శ్రీరామనవమి వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు ఎడ్లబండ్ల పోటీదారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 70 వేలు, మూడవ బహుమతిగా 50 వేలు నాల్గవ బహుమతిగా 40 వేల రూపాయలను ప్రోత్సాహకరంగా అందచేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగినాయనచెరువు సర్పంచ్ ఆంజనేయులు, శంకర్రెడ్డి, శంకర్నాయక్, గంగాధర్నాయక్, బూచేపల్లి నాగభూషణ, గోవింద్రెడ్డి, పెడబల్లి శ్రీనివాస్నాయక్, మల్లికార్జున, విశ్వనాథనాయక్, లాయర్ సత్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ధర్మకర్త

# వైసీపీ పై దాడుల ఆపకపోతే ఎదురుదాడులకు సిద్ధం

- వైసిపి నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి
- వైసిపి కార్యకర్తలపై టిడిపి వర్గీయుల దాడి పై కేసులు నమోదు

హిందూపురం మార్చి 14 ప్రభాతవార్త



క్షతగాత్రుని పరామర్శిస్తున్న దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న వేణురెడ్డి

హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాను భూతిపరులపై టిడిపి వర్గీయుల దాడులు పెరిగిపోయాయని, ఎంతకాలమని భరించాలని ఇప్పటికైనా ఇలాంటివి మానుకోకపోతే చెయ్యికి చెయ్యి.. కాలికి కాలు.. తలకు తల మాదిరిగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి హెచ్చరించారు. మండలం లోని బాలంపల్లి పంచాయతీ జంగాలపల్లిలో గురువారం రాత్రి వైఎస్ఆర్ సీపీకిచెందిన వాలంటీర్అశ్వత్, దేవిగౌడ్ పై టిడిపికి చెందిన సాయికుమార్, శ్రీనివాసులు, గోవిందప్ప అమానుషంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వీరిని హిందూపురం ప్రభుత్వఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు వేణురెడ్డి, పార్టీశ్రేణులు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ఘటన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పిఏల రాజ్యం ఎక్కువైపోయిందని వారిఅండతోనే వైసీపీశ్రేణులుపై దాడులు జరుగుతున్నా యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని ఎమ్మెల్యే బాలకృష్ణ కంట్రోల్లో పెట్టి సినిమాల్లోనే హీరో మాత్రమే కాకుండా హిందూపురం ప్రజల్లో కూడా హీరో కావాలని సవినియంగా కోరుకుంటున్నాం అన్నారు. పార్టీ వారిపై హత్యాయత్నం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ పై దాడుల ఆపకపోతే భారీ ఎత్తున శాంతియుత ప్రదర్శన చేసి హిందూపురం అష్టదిగ్బంధం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి కురువ విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, మండల కన్వీనర్ రాము, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

**ఘటనకు పాతకక్షలే కారణం-సీఐ :** బలంపల్లి పంచాయతీలో జరిగినదాడి ఘటనకు పాత కక్షలు కారణమని హిందూపురం సీఐ ఆంజనేయులు తెలిపారు. రెండు వర్గాల పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.గాయపడిన వారిలో ఎవరి పరిస్థితి విషమంగా లేదు అన్నారు.

# అసాంఘిక కార్యకలాపల నియంత్రణకు సిసి కెమెరాలు

డి.హిరేహాళ్, మార్చి 14 ప్రభాతవార్త:



కల్పిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి

అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రించేందుకు మడేనహళ్ళి గ్రామాల్లోని ప్రధాన ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి డి.హిరేహాళ్ మండల పరిధిలోని మడేనహళ్ళి గ్రామంలో రోడ్డు మెటీరియల్ యాజమాన్యం సహకారంతో ఎస్ తన సిబ్బంది, గ్రామస్తులతో కలిసి గ్రామాల్లోని ప్రధాన ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఎర్పాటుచేసి గ్రామసభ నిర్వహించి పలు అంశాలపై వివరించారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనాదారులు తమప్రాణాలు కాపాడుకునేందుకు విధిగా హెల్మెట్ ధరించాలని సూచనలు చేశారు. వాహన చోధకులు తప్పనిసరిగా లైసెన్సులు ఉండాలని త్రిబుల్ రేడింగ్ ప్రమాదమని, మైనర్లకు వాహనాలు ఎస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. బాల్య వివాహాలు చేయరాదని, గ్రామంలో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై చెప్పారు.

# ఎస్సై నాగమధుని సన్మానించిన వైసీపీ నాయకులు..

కణేకల్లు, మార్చి 14 ప్రభాతవార్త:



పోలీసులను సన్మానిస్తు వైసీపీ శ్రేణులు.

ప్రజల రక్షణ ఆస్తి రక్షణలో పోలీసులదే కీలకమని వైసిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. సొల్లాపురం గ్రామం నందు దేవాలయం డబ్బులు ఇంటిలో దొంగతనం అయినందుకు వారిని వెంటనే పట్టుకుని అరెస్టుచేసి వారి వద్ద డబ్బులు రికవరీ చేసి దేవాలయానికి చెందిన పెద్దలకు డబ్బులు అప్పగించినందుకు కణేకల్లు మండల సబ్ ఇన్స్పెక్టర్ నాగమధుకి వారి సిబ్బందికి కణేకల్లు రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మరెంపల్లి మారెన్న కృతజ్ఞతలు తెలియజేసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కణేకల్లు మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో రామాంజినేయులు దేవాలయం డబ్బులు ఇంటిలో ఉన్నది పసిగట్టిన దొంగలు మార్చిమూడవతేదీన రాత్రి సమయంలో దొంగలించారు. ఈ దొంగతనాన్ని జిల్లా ఎస్పీ జగదీష్, రాయదుర్గం సీఐ వెంకటరమణ, కణేకల్లు ఎస్సై నాగమధు చాలెంజిగా తీసుకొని వారంలోపే దొంగలను పట్టుకుని 12.5లక్షలనగదు రికవరీచేసి దేవాలయ సభ్యులకు అప్పగించారు. పోలీసులు ఎంతో చాక చెక్యంగా సొమ్మును రకవరీ చేసి ఇచ్చినందుకు పోలీసులపై ప్రజలకు మరింత నమ్మకం చేకూరిందన్నారు. ఈ క్రమంలో మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, హళ్లి నాగరాజు, ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్రెడ్డి, శర్మాస్, శీనా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా నీళ్లు తాగి 10గొర్రెలు మృతి...

రాయదుర్గం, మార్చి 14 ప్రభాతవార్త:



మృతి చెందిన గొర్రె పిల్లలు..

మండల పరిధి లోని కదరంపల్లి గ్రామానికి చెందిన 20గొర్రెపిల్లలు శుక్రవారం ఉదయం యూరియా కలిపిన నీళ్ల తాగడంతో 10గొర్రెపిల్లలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి నార్యనారాయణరెడ్డి మరియు సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్సలు అందించారు. ఈ చికిత్స అందే టప్పటికే ఎనిమిది గొర్రెపిల్లలు మృతి చెందాయని, మిగిలిన వాటికి చికిత్సలు చేయడం వల్ల ప్రాణాపాయం తప్పిందన్నారు. ఇందులో గోవిందుకు చెందిన 4గొర్రెపిల్లలు, నాగరాజుకు చెందిన రెండు గొర్రెలు, ఒక మేక, రామన్నవి రెండు గొర్రెలు, ఒక మేక మొత్తం 10మృతి చెందినట్లు ఆయన తెలిపారు. 10గొర్రె పిల్లలు మృతి చెందడంతో సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని గొర్రె పిల్లల యజమానులు లబోదిబోమన్నారు. అనంతరం గొర్ల కాపరులకు పశు బీమా పథకం గురించి, జీవాలకు ఇన్సూరెన్స్ చేపించాలని తద్వారా నష్టపోకుండా ఉండవచ్చని పశువైద్యాధికారి సూచించారు. ఈ కార్యాక్రమంలో పిహెచ్ఏలు మేఘన, రాఘవేంద్ర, దయానంద సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ రోడ్డును వేయండి : సిపిఎం

అనంతపురం మార్చి 14 ప్రభాతవార్త

అధ్వానంగా ఉన్న ఇందిరానగర్ రోడ్డును తక్షణం వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిపిఎం నగర్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 49 వ డివిజన్ ఇందిరానగర్ ప్రధానమైన మెయిన్ రోడ్డు వేయాలని ప్రజల చేత సంతకాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరా నగర్ మెయిన్ రోడ్డు 1999 సీసీ రోడ్డుగా వేసినారని తెలిపారు. ఇప్పుడు ఆ రోడ్డు గుంతలుగా ఏర్పడి వాహనాలు ప్రజలు తిరగడానికిఇబ్బందికరంగా ఉండని పలుమార్లు అధికారులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వగా గత ప్రభుత్వం నీలిమా టాకీస్ నుండి హెచ్ ఎల్ సి కెనాల్ వరకు ఈ రోడ్డు వేయాలని టెండర్లు పిలవడం కాంట్రాక్టర్లు భూమి పూజ చేసి సగం రోడ్డును వేసి మిగిలిన రోడ్డు వేయకుండా ఆపు వేశారని తెలిపారు. ఆర్కే నగర్ ఆటో స్టాండ్ నుండి హెచ్ ఎల్ సి కెనాల్ దాకా రోడ్డు పాడైపోయి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని, ఎప్పుడు అధికారులను అడిగిన టెండర్లను పిలిచాము కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టడం లేదని చెబుతు న్నారని విమర్శించారు. ఈ రోడ్లలో చిన్నపాటి వర్షం వచ్చిన ఇళ్లల్లోకి నీరు వస్తుందని తెలిపా రు. ఇక్కడ ప్రధానమైన దేవాల యాలు అనేక ఉన్నా యని నిత్యం ప్రజలు ఎక్కువ మంది ఈ గుడులకు వస్తుంటా రని కావున ఈ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరా రు. ప్రజల చేత సేకరించిన సం తకాలు సోమవారం రోజున మున్సిపల్ కమిషనర్ అందజేస్తామని అప్పటికి కూడా అధికారులు స్పందించకపోతే ప్రజలందరితో పోయి మున్సిపల్ ఆఫీస్ దగ్గర ధర్నా చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్ ,నగర కమిటీ సభ్యులు ప్రసాదు, ఇందిరా నగర్ కాలనీవా సులు చెన్నకేశవులు, కుమారు, హరికృష్ణ, షరీఫ్, నాగరాజు, వెంకటేష్ ,నాగేంద్ర, సురేష్, వలి, చాంద్, బాషా ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్య యాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు

# ప్రజాసంక్షేమం భావితరాల భవిష్యత్తే జనసేనపార్టీ లక్ష్యం

## - శ్రేణులు అభిమానుల మధ్య జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పామిడి, మార్చి 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమం భావితరాల భవిష్యత్తే జనసేనపార్టీ లక్ష్యం అని ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్, భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలి విప్లవకారుల్లో ఒకరైన భగత్‌సింగ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించిన జనసేనపార్టీ శ్రేణులు శుక్రవారం ఆయాప్రాంతాల్లో ఆపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శ్రేణులు అభిమానుల మధ్య పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ కేకులను కట్ చేస్తూ సంబరాలను జరుపుకున్నారు. జనసేనపార్టీని మరింత బలోపేతం చేస్తూనే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతామని తెలిపారు. ప్రజలకు అండగా జనసేనపార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించిన జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఎన్డీఏ కూటమి విజయంలో కీలకంగా వ్యవహరించి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి ఉపముఖ్యమంత్రిగా అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తు జనసేన పార్టీదే అని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాభివృద్ధి ప్రజాభ్యున్నతి కోసం చేస్తున్న కృషి మరువలేనిదని కొనియాడుతూ ఆయన తీసుకునే ఎలాంటి నిర్ణయాన్నైనా మేమంతా శిరసావహిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, నాయకులు క్షత్రియ సుబ్బన్న, అడ్వకేట్ సతీష్, పసుపులేటి సురేష్, వేణు, సంపత్, శ్యామ్, చితంబరి, నాగార్జున, చెన్నకేశవ, రమేష్, అనీల్, రామాంజనేయులు, పవన్‌కళ్యాణ్, చిరంజీవి అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.





భగత్‌సింగ్, అంబేద్కర్ విగ్రహాల ముందు జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# తూనికలు, కొలతలపై శిక్షణ తరగతులకు సతీష్‌బాబు ఎంపిక

అనంతపురం కలెక్టరేట్, మార్చి 14 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం దేశంలోనే వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులకు మరియు వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో తూనికలు, కొలతలపై రెండు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. ఈ శిక్షణా తరగతులకు అనంతపురం జిల్లా నుండి సీనియర్ జర్నలిస్టు, అనంతపురం జిల్లా వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షులు భూపాలం సతీష్‌బాబు ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహి స్తున్న ఈ శిక్షణ తరగతులకు దేశంలోని ప్రతి రాష్ట్రం నుండి వినియోగ దారుల సేవా సంఘాలకు చెందిన ముగ్గురు ప్రతినిధులను ఎంపిక చేసి వారికి ఆధునిక టెక్నాలజీలో తూనికల కొలతల శాఖపై శిక్షణ ఇవ్వడం జరుగు తుంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన కన్స్యూమర్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కు జాతీయ కార్యదర్శిగా, అనంతపురం జిల్లా వినియోగదారుల సేవా సంఘానికి అధ్యక్షులుగా వుండి వినియోగదా రులను గత రెండు శతాబ్దాలకు పైగా కృషి చేస్తున్న భూపాలం సతీష్‌బాబును గుర్తించి ఈ శిక్షణ తరగతులకు హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా భూపాలం సతీష్ బాబు మాట్లాడు తూ ఈ శిక్షణ తరగతుల వల్ల సమాజంలో తూ నికలు మరియు కొలతల్లో జరుగుతున్న మోసా లపై మరింత అవగాహన కల్పించుకోవచ్చని తద్వారా వినియోగదారు లను మరింత చైతన్య వంతం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులకు ఎంపిక చేసిన కన్స్యూమర్ కన్ఫడరే షన్ ఆఫ్ ఇండియా జాతీయ ఫౌండర్ కన్వీనర్ అయిన డాక్టర్ అనంతశర్మకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు.



శిక్షణా తరగతులకు ఎంపికైన భూపాలం సతీష్‌బాబు

# ఆటోడ్రైవర్ బోయ శివను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు

## - బోయ శివకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన వ్యాపారస్థులు

పామిడి, మార్చి 14 ప్రభాతవార్త

పట్టణంలోని ఓ వైద్యుడి వైద్యం వికటించి నెలల తరబడి మంచానికే పరిమితమై చేసిన అప్పులు తీర్చలేక కుటుంబ పోషణ భారమై సతమతమ వుతున్న ఆటోడ్రైవర్ బోయ శివను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, వైసీపీ నాయకులు సాకే ఓబులేసు, జైభీం పార్టీ నాయకులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు వాసవీ రెడీమేడ్ వాపార స్థులు నారాయణశెట్టి వారి కుమారుడు నరేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, వైసీపీ నాయకులు సాకే ఓబులేసు, జైభీం పార్టీ నాయకులు రామాంజ నేయులుతో కలిసి శుక్రవారం దత్తాత్రేయ దేవాలయ సమీపంలోని బోయ శివ ఇంటికెళ్ళి ఆయనను పరామర్శించిన నిత్యవసర సరుకులు, రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని మేమంతా అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. బోయ శివ మాటా ్లడుతూ ఆటోను నడుపుకుంటూ బార్య పిల్లలను పోషించుకుం టున్నా నని ఈక్రమంలో జ్వరంతో పట్టణానికి చెందిన ఓ వైద్యుడిని సంప్రదించి వైద్యసే వలను పొందటం ఆ వైద్యం వికటించి శరీరం ఇన్‌ఫెక్షన్ కై ఎడమకాలు పూర్తిగా డ్యామెజ్ కావటంతో నెలల తరబడి పూర్తిగా మంచా నికే పరిమితం అయ్యాయని వైద ్యసేవలను పొందటానికి రూ.10 లక్షల వరకూ అప్పులు చేశానని దీంతో కుటుంబ పోషణ భారమైందని వాపోయారు. మా నవతా దృక్పదంతో ఆర్థిక సహా యాన్ని, నిత్యవసర సరుకు లను అందజేసిన వాసవీ రెడీమే డ్ వాపార స్థులు నారాయణశెట్టి వారి కుమారుడు నరేష్‌కు కృత జ్ఞతలు తెలియజేస్తున్నానని నాకు నా కుటుంబానికి అండగా ఉం టూ ప్రాణదాతలుగా నిలిచిన ఎమ్మార్పీఎస్ సాకే ఓబులేసు, జైభీం రామాంజనేయులుకు రుణపడి ఉంటా మని తెలిపారు.

బోయ శివ కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వార ప్రభుత్వానికి విన్నవించటం జరిగిందని ఇదేక్రమంలో మానవతా వాధులు స్పందించి నిరుపేద ఆటోడ్రైవర్ బోయ శివ కుటుంబాన్ని ఆర్థికంగా అండగా నిలువాల్సిన అవసరం ఎంతైనావుందని ఎమ్మార్పీఎస్ సాకే ఓబు లేసు, జైభీం రామాంజనేయులు కోరారు.



.ఆటోడ్రైవర్ బోయ శివకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న దృశ్యం

# ఘనంగా పైడే సెలబ్రేషన్స్

అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

ఘనంగా పైడే దినోత్సవం స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాల లో మాథమే టిక్స్ విభాగం ఆధ్వ రంలో శుక్రవారం ఘనంగా పై డే దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధ రరెడ్డి మాట్లాడుతూ..పై యొక్క స్థిరమైన విలువను మొద ట సిర క్యూస్‌కు చెందిన గణిత శాస్త్రవేత్త ఆర్కిమెడిస్ లెక్కిచారని, 1737లో లియోన్‌హార్డ్ ఆయిలర్ పై చిహ్నాన్ని ఉపయోగించారని, అందువల్ల ఇది శాస్త్రీయ సమాజంలో ఆమోది ంచబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ. వి.ప్రసాద్ మాట్లాడుతూ.. పై డే గణితం, గణాంకాలు, భౌతిక శాస్త్రంలోపై ఒక ముఖ్యమైన చిహ్నాం అన్నారు. ఇది వృత్తం యొక్క చుట్టుకొలత, వ్యాసా నికి నిష్పత్తి. నిష్పత్తి 3.14 పిఐ యొక్క స్థిరాంకమని, గణితం, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్‌లోని చాలా లెక్కల్లోపై విలువ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే సైన్స్ లోపల, వెలుపల గణనలలో వర్తించే అత్యంత విస్తృతంగా తెలిసిన గణిత స్థిరాంకాలలో పై ఒకటి. ప్రతి సంవత్సరం, పై యొక్క స్థిరమైన విలువను, అది మనకు గణనలను ఎలా సులభతరం చేస్తుందో గుర్తుచేసుకోవడానికి పై డేని జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్ర మానికి మాథెమాటిక్స్ విభాగానికి చెందిన కన్వీనర్ సి.రవి కుమార్, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, ఎం.శివతేజ, యస్.నజ్మాబేగం, జి.గురుప్రసాద్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పై డే విశిష్టతను తెలియజేస్తున్న అధ్యాపకులు

# భూకబ్జాలకు పాల్పడిన కేసులో ముగ్గురి అరెస్టు

## అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్

అనంతపురం కలెక్టరేటే మార్చి 14 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు సూచనలతో భూకబ్జాలకు పాల్పడిన కేసులో ముగ్గురిని అరెస్టు అరెస్టు చేశామని త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ తెలిపారు. అనంతపురం లెక్చరర్స్ కాలనీలోని ఓ ప్రయివేట్ ల్యాండ్ ప్రహరీగోడ ధ్వంసం చేసి దౌర్జన్యంగా తాత్కాలిక గుడిసెలు వేసి భూకబ్జాలకు పాల్పడిన కేసులో శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన గట్టు రామాంజినేయులు, అనంతపురము టౌన్, ముత్యాలమ్మ కాలనీకి చెందిన రామాంజినమ్మ అలియాస్ రమాదేవిని మరియు తాడిమర్రి మండలము పెద్దకోట్ల గ్రామానికి చెందిన రాములమ్మ అలియాస్ లక్ష్మిలను అరెస్టు చేశామన్నారు. వివరాల్లోకి వెళ్తే గత నెల 2వ తేదీ రాత్రి గట్టు రామాంజనేయులు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా, తాడిపత్రి టౌన్‌లో నివసించే చదళ్ల సత్యనారాయణ రెడ్డికి చెందిన సర్వే నెం.95/2 ఏ లోని 66 సెంట్ల భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, ప్రహరీ గోడను ధ్వంసం చేసి తాత్కాలిక గుడిసెలను నిర్మించారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, భూకబ్జా సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ దినము ముగ్గురిని అరెస్టు చేసి కోర్టు లో హాజరుపరచగా మేజిస్ట్రేట్ గారు 14 రోజులు రిమాండ్ ఇవ్వగా , జిల్లా జైలు కు పంపడం అయింది. త్వరలో మిగితా నిందితులను కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని సీఐ శాంతిలాల్ తెలిపారు. భూకబ్జా, అక్రమాలకు పాల్పడేవారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామి కళ్యాణోత్సవం

పెద్దపప్పూరు, మార్చి 14 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నప ప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థంలో శుక్రవారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనా రాయణస్వామి, శ్రీచక్రబీ. మలింగేశ్వ రస్వామికి అర్చకులు పంచామృ తాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలం కరించారు. అలాగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీఅశ్వత్థనారాయణ స్వామి కళ్యాణోత్సవాన్ని వేదపండితులు బాలుస్వామి, తదితరులు శాస్త్రోక్తంగా కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవను మేళతాళాల నడుమ వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి కళ్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం

# అంబేద్కర్‌నగర్‌లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమీషనర్ శివరామకృష్ణ

తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కమీషనర్ ప్రజలకు దోమల నివారణ. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. నీటి డ్రమ్ములను వారానికి ఒకమారు శుభ్రం చేస్తుండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ గార్బేజి వాహనాల్లో వేయాలని ఆయన సూచించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు.

# ఘనంగా పైడే సెలబ్రేషన్స్ 

# బాణా సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగే శ్వర్‌రెడ్డి చిన్న కుమారుడు బాణా అశ్మిత్‌నాగ్‌రెడ్డి 16వ పుట్టినరోజు సందర్భంగా బాణా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్ర మాలు నిర్వహి ంచారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే శ్రీరమణ మహర్షి వృద్ధాశ్రమంలో వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో వుంచుకుని పేద విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో సమాచారహక్కు జిల్లా ఉపాధ్యక్షుడు కోటేగంటి నబిరసూల్, బాణా సేవా ఫౌండేషన్ సభ్యులు కాకర్ల పుల్లయ్య, తమ్మినేని రవికుమార్, తమ్మినేని రాజేష్, హుసేని, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్‌డే సందర్భంగా అన్నదాన కార్యక్రమం

అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్తబ్యూరో

ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా అనంతపురం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో కమ లా నగర్‌లోని వృద్ధాశ్రమంలో శుక్ర వారం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్స్ నాగేంద్ర, ధీర జ్, రామ్మోహన్ రెడ్డి, ప్రసాద్ స్వా మి, దామోదర్, చంద్రన్న, ధనుంజయ, నాగరాజు, శ్రీనివాసులు, మనోజ్, మనోహర్, రామాంజి, భరత్, రాజేంద్ర, వేణు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# వైసిపి కార్యాలయం వద్ద ఘనంగా హోలీ వేడుకలు



చిన్నారికి రంగులు అద్దుతున్న మహిళా నేతలు



వైసిపి కార్యాలయంలో హోలీ వేడుకల్లో మహిళా నేతలు

అనంతపురం సిటీ, మార్చి 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా నేతల ఆధ్వ ర్యంలో ఘనంగా హోలీ వేడుకలను నిర్వహించారు. వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో హోలీ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు ఒకరికొకరు రంగులు చల్లు కుని హోలీ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి, రాష్ట్ర కార్యదర్శి దేవి, మహిళా నేతలు శోభ భాయి, శోభ ర ఆణి, భారతి, ప్రసన్న, పార్వతి, చంద్రకళ, రమీజా, ఉషా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 17న శ్రీశివసాయిమందిరంలో సంకటహర చతుర్థి వేడుకలు

తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవ నగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివ సాయిమందిరంలోని శ్రీవరసి ద్ధివి నాయకస్వామి దేవాలయంలో ఈ నెల 17వతేదీ సోమవారం సాయ ంత్రం 6 గంటలకు సంకట హర చతుర్థి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చ కులు మారుతిప్రసాద్‌శర్మ తెలిపారు. ఇందులో భాగంగా గణపతికి అభిషే కాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కావునా భక్తులు విరివిగా పాల్గొని వినాయకుని అపార కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మాట్లాడు తున్న దృశ్యం

నంబులపూలకుంట, మార్చి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని దిగువ గూటిబైలు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ప్రత్యేకంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం సంతోషకరం. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ గురించి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోష దాయకమన్నారు. మండల తహశీల్దార్ దేవేంద్రనాయక్ పాల్గొని మారుమూల గ్రామంలో ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలపై అనేక రంగాలలో సమానంగా చోటు కల్పించి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక మండల ఎస్ఐ వలి భాష మాట్లాడుతూ..ఈ సృష్టికి మూలం అమ్మ అని ప్రపంచంలోని ప్రతి పురుషుడికి భార్యగా, సోదరిగా, కూతురిగా, పురుషుడిని ప్రేమించే మహిళ గొప్పతనం గురించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉందని చెప్పడంలో నిస్సందేహం లేదన్నారు. ఎంపిడిఓ ఆంజనప్ప మాట్లాడుతూ.. సృష్టికి మూలమైన స్త్రీని ఒకప్పుడు వంటింటి కుందేలుగా చూశారు. ఇప్పుడు ఆమె అంతరిక్షపు అంచులను తాకి, విజయాలు సాధిస్తున్నారు. ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని, దానికి ఉదాహరణ ప్రస్తుతం అంతరిక్షంలో ఉన్న సునీత విలియమ్స్ అని మగవారితో సమానంగా ఆమె కూడా అంతరిక్షం అంచులను చూస్తోంద న్నారు. అలాగే అందరికీ ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణు మూర్తి, ఉప సర్పంచ్ కేశవ, సిఓ మంజునాథ్, ఆర్డిటీ దిగువ గూటిబైలు పాఠశాల ఉపాధ్యాయురాలు గొందిపల్లి రమణమ్మ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్డీటి కాలనీలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పుట్లూరు రోడ్డులోని ఆర్డీటి కాలనీలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాలనీలో వున్న ఉస్మాని గని మసీదులో ఉపవాసం వుంటున్న ముస్లిం సోదరులకు ట్రాక్టర్ యజమాని హాజీవలి సాయంత్రం నమాజు ముగిసిన తర్వాత ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు కాలనీలో వున్న ముస్లింలు, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా కదిరి పున్నమి పండుగ వేడుకలు

అమడగూరు, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మ దాబాద్ గ్రామ పంచాయతీ వడ్డేపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవతకు శుక్రవారం అర్చకులు ఉత్తప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. కదిరి పున్నమి సందర్భంగా గ్రామ దేవతకి ఘనంగా పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ దేవత ప్రతి ఒక్కరిని ఆశీర్వదించాలని కోరిన కోర్కెలు నెరవేర్చాలని భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, ఈశ్వరమ్మ, చంద్ర, మహేష్, వినాష్, భక్తతుకారం, తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

# రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టిన యువత

## - అంబరాన్నంటిన హోలీ సంబరాలు

పామిడి, మార్చి 14 ప్రభాతవార్త

యువత కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ చేసిన హోలీ సంబరాలు అంబరా న్నం టాయి. పట్టణం లోని యువత కుల, మత చిన్న పెద్ద తేడాల ేకుండా శుక్రవారం రంగులు చలు ్లకుని సంబరాలను జరుపుకోవట ంతో వివిధ ప్రాంతాలు రంగుల మయమ య్యాయి. భావసార క్షత్రీయ సమాజ్ ఫిర్కాల వారు ఎద్దులబండ్లలో ప్రత్యేకంగా రంగుల నీటిని యువతకు అందించగా వారంతా రంగునీటి చల్లుకుంటూ భజంత్రీల మద్య పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్తూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలను తెలుపుకోవటం గమనార్హం. అన్ని రంగులు ఉంటేనే ప్రకృతికి అందమని అన్ని మతాలు కలిసుంటేనే దేశానికి మంచి జరుగుతు ందని హోలీ రోజున ఒకరికొకరు చల్లుకునేవి రంగులు కావని అనురాగ ఆప్యాయతలు పన్నీటి రంగుల జల్లులని పలువురు అభివర్ణించారు. ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం శుక్రవారం, హోలీ పండుగ ఒకేరోజు రావటం ద్వార ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా సిఐ యుగంధర్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.



రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకుంటున్న యువత.

# శ్రీశివసాయిమందిరంలో శ్రీసత్యనారాయణస్వామివ్రతం

తాడిపత్రిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయిమంది రములో శుక్రవారం హోలీ పౌర్ణమిని పురస్క రించుకుని శ్రీసత్యనారా యణస్వామి వ్రతాన్ని ఆలయ అర్చ కులు మారుతిప్రసాద్‌శర్మ శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఉదయం శ్రీషిరిడి సాయి బాబా, ఈశ్వరునికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూ జా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో శ్రీసత్యనా రాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీసత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీసత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

# గౌరవ వేతనం కోసం ట్యూటర్లు ఎదురుచూపులు...!

**మొదటిపేజి తరువాయి....** సంక్షేమ శాఖ జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోవడం లేదని పలువురు ట్యూటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌరవ వేతనం సక్రమంగా చెల్లించడం లేదని నెలలు తరబడి ఎదురుచూసిన పలువురు ట్యూటర్లు తాము హాస్టల్స్‌కు రామని చెబితే వార్డెన్లే విద్యార్థులను దృష్టిలో పెట్టుకోవాలని చెబుతూ బతిమిలాడి-బుజ్జగిస్తున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతోనే ట్యూటర్లకు ఈ పరిస్థితి వచ్చిందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. మరో 34 రోజుల్లో విద్యా సంవత్సరం ముగియనుంది. కనీసం అప్పటిలోపు అయినా ట్యూటర్లకు బకాయిపడ్డ గౌరవ వేతనాలను చెల్లించి, వచ్చే నూతన సంవత్సరం నుంచి ప్రతి నెల సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు ట్యూటర్లు కోరుతున్నారు. అయితే దీనిపై ఆయా సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొరారికి ఫోన్ చేయగా స్పందించలేదు.

**బడ్జెట్ రాలేదు : ఎస్సీ వెల్ఫేర్ డీడీ రాధిక :** అనంతపురం జిల్లాలో 21 ఎస్సీ హాస్టల్స్‌లో 378 మంది పదో తరగతి విద్యార్థులున్నారు. ఒక్కో హాస్టల్‌కు నలుగురు ట్యూటర్లు ఉండాలి. ఈ ట్యూటర్లు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. ట్యూటర్లకు సెప్టెంబర్ నుంచి గౌరవ వేతనం పెండింగ్ ఉందన్న మాట వాస్తవమే. బడ్జెట్ వచ్చిన వెంటనే చెల్లిస్తాం.

**ఐదేళ్లుగా బడ్జెట్ రాలేదు : డీటీడబ్ల్యూవో రామాంజినేయులు :** జిల్లాలో మూడు ఎస్టీ హాస్టల్స్‌లో 70 మందికి పైగా పదో తరగతి విద్యార్థులున్నారు. ఒక్కో హాస్టల్లో నలుగురు ట్యూటర్లు ఉండాలి. అయితే ట్యూటర్లకు గత ఐదేళ్లుగా బడ్జెట్ రాలేదు. దీంతో ట్యూటర్లు మానేశారు. హాస్టల్స్‌లో కేవలం స్టడీ అవర్స్ మాత్రమే నిర్వహిస్తున్నాం.

04ATP14_04ATP14.qxd 14-03-2025 PM 10:47 Page 1



# నియోజకవర్గంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉండకూడదు

## - దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి - వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



క్యాంపులో వినికిడి మిషన్లను చూపుతున్న దృశ్యం

రామగిరి, మార్చి 14 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉండకూ దదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కేంద్రంలో దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో శుక్రవారం వినికిడి యంత్రాలను ఉచితంగా అందిం చేం దుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులు రెండవ రోజు కొన సా గాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చి పరీక్షలు చేయి ంచు కున్నారు. ఇందులో లోపం ఉన్న వారికి వినికిడి మిషన్లను అంది ంచారు. 2వ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దీన దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఏర్పా టు చేసిన కొద్ది రోజుల్లో 26 క్యాంపులు నిర్వహించారని, 27వ క్యాం ప్ రామగిరిలో ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన ప్రాం తంలో పేద లు వినికిడి లోపం ఉన్నా.. ఎంతో ఖర్చు చేసి యంత్రాలు తెచ్చు కునే శక్తి లేక అలాగే ఉండిపోతున్నారన్నా రు. ముఖ్యంగా విద్యార్థులు దీని వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ మిషన్లను వినికిడి శక్తిని బట్టి ఇచ్చి ఉంటారని, దీనిని వృథాగా పడేయవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించుటకు ఎమ్మెల్యే హామీ



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టియు సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

అనంతపురం నగర పరిధిలోని ఉపాధ్యాయ సంఘాల తరపున స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌ని కలిసి ఇటీవలనే జిఓ 117 ఉత్తర్వు లు రద్దు నేపథ్యంలో కొత్త విధి విధానాలను ప్రవేశ పెడుతూ 1 నుండి 5 తరగతులకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 6,7,8 తరగతులలో 60 కి పైగా ఉంటే వాటిని ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించాలని ఇటీవల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహిం చింది. అనంతపురం నగర పరిధిలో నాలుగు ప్రాథమి కోన్నత పాఠశాలలు కలవు. కొన్ని దశాబ్దాలుగా అవి ప్రాథ మికో న్నత పాఠశాలలుగానే ఉన్నాయి. కానీ ఉన్నత పాఠశాలలుగా మార్పు చెంద లేదు. వీటిలో 6 7 8 తరగతులకు దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం కేవలం 15వ వార్డ్ ప్రాథమికోన్నత పాఠశాలను మాత్రమే ఉన్నత పాఠశాలగా ఉన్నతీ కరించుటకు అనుమతి కోరారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా కచ్చితంగా జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి, అవసర మైతే విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీతో సమావే శపరిచి ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీ కరించే బాధ్యత నేను తీసుకుం టానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ తీ.ఫణి భూషణ్, నాయకులు శి.జనార్ధన్ శి.విరు పాక్షి గౌడ్, బి. యుగంధర్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ప్రభాకర్ బి.సురేష్, నగరనాయకులు శి.నరసింహులు కె.మల్లికార్జున తి.రామకృష్ణ శి.రమేష్ కె.గంగాధర్ నగర సీనియర్ నాయ కులు దాసరి గంగాధర్, ఎపిటిఎఫ్ 257 జిల్లా ఉపాధ్యక్షులు వి.ఓబులేసు, నగర ప్రధాన కార్యదర్శి బి.భాగ్యరాజు ఎపిటిఎఫ్ 1938 నగర అధ్యక్షులు బి.నారాయణ నాయక్ నగర నాయకులు పిఎం.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మలహోబిల లక్ష్మినరసింహస్వామి రథోత్సవం



స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మినరసింహస్వామి



ఆత్మకూరు మార్చి 14 ప్రభాతవార్త

పంపనూరు గ్రామ సమీపాన గల కొండపై వెలసిన శ్రీ మలహోబిల లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీ లక్ష్మినర సింహ స్వామి వార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఆశీసులను చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి రథోత్సవంను తిలకించడా నికి వివిధ ప్రాంతాల నుంచి వేలాధిమంది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.రథోత్సవం సమయంలో గోవింద నామస్మ రణతో మారు మోగింది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరుగక ుండా ఆత్మకూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# చేతికి అందిన పంట రైతు నోటికి అందక పాయె...!!

## ఆకతాయిల చేష్టలు - రైతన్న లక్షలాధిరూపాయలు పంట అగ్గిపాలు



కాలి పోయిన చీనీ చెట్లు



కాలిన డ్రిప్ పరికరాలు

ఆత్మకూరు మార్చి 14 ప్రభాతవార్త

ఆకతాయిలు కొందరు పొలాల కంచెలకు,తోటలకు నిప్పుపెడుతుండటంతో పచ్చని చెట్లు,బిందు సేద్యం పరికరాలు కాలి బూడిదవుతున్నాయి.రూ,లక్షలు పెట్టుబడ్డి పట్టి రాత్రిం బగుళ్లు కష్టించిన రైతులకు చేతికి వచ్చిన పంటలు కాలిపోవ డంతో తీరని నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. వ్యవసాయ తోటలకు రైతులు ఏరా ్పటు చేసు కున్న కంచెలకు దారి వెంట వెళ్లే వాళ్లు సిగరెట్లు, బీడీలు అంటించుకొని అగ్గిపులను పడవే డంతో అనుకొకుండా అగ్గిప్రమా దాలు సంభవిస్తూన్నాయని రైతులు ఆరో పిస్తున్నారు

.అలాంటి సంఘటనే ఆత్మకూరు మండంలోని వడ్డిపల్లి గ్రామంలో నెలకొంది.ఓబిరెడ్డి అనే రైతుకు తలుపూరు పొలంలో ఉన్న 5 ఎకరాల్లో చీనీ చెట్లును సాగుచేస్తున్నారు. అందులో గల చీనీపంట చేతికి అందే సమయంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాయలతో ఉన్న చీనీ చెట్లు,బిందు సేద్యం పరికరాలు,చింత చెట్లు,టెకు చెట్లు పూర్తిగా కాలిపోయాయి. రైతన్నలు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.ఈ ప్రమాదంలో రైతన్నకు సుమారు 10 లక్షలు వరకు నష్టం వాటిల్లినట్లు రైతు ఓబిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవా లని విజ్ఞప్తి చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీ మోస పూరితం

## స్టీల్ ప్లాంట్కు గనులు, నిర్వహణ నిధులు కేటాయించాలి సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

అనంతపురం మార్చి 14 ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంటు వాగ్దానంలో కూటమి ప్రభుత్వం మోసం చేసిందని సిపిఎం నాయకులు విమర్శించారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ను పరిరక్షిస్తామని బీజేపీ, టీడీపీ, జనసేనలు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేశాయి. ఎన్నికల ప్రణాళికలో కూడా ప్రకటించారు. కానీ కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ఇరువురు జనవరి 29న విశాఖ స్టీల్ ప్లాంట్ను సందర్శించి ప్యాకేజీ ప్రకటించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ నిధులు మాత్రం కేవలం ఉన్న అప్పులు తీర్చడానికి మాత్రమే ఉప యోగించాలని, స్టీల్ ప్లాంట్ కార్మికుల జీతాలకు గానీ, ముడిసరుకు కొన డానికి గానీ, ప్లాంట్ నడపటానికి కావాల్సిన పరికరాలు కొనడానికి ఉపయో గించరాదని ప్రకటించారు. అంటే కేటాయించిన ప్యాకేజీ ద్వారా ఉన్న అప్పు లు తీర్చి ప్రైవేట్ వారికి అప్పులు లేని ప్లాంట్ను ధారాదత్తం చేయాలనే కుట్ర తప్ప ప్లాంట్ పునరుద్ధరణకు గానీ, నడవడానికి గానీ తోడ్పడదు.విశాఖ స్టీలు సెయిల్ లో విలీనం చేయడం సాధ్యం కాదని స్టీల్ మంత్రి శ్రీనివాస వర్మ ప్రకటించడం అన్యాయం.

విశాఖ స్టీల్ ప్లాంట్ మూడో బ్లాష్ ఫెర్నెష్ ఆగస్టు 2025 నుండి నడిపిస్తామని చెప్పడం అతిశయోక్తి, ప్లాంట్ నడవాల ంటే కనీసం కార్మికులకు చట్టబద్ధంగా జీతాలు చెల్లించాలి. ఉత్పత్తికి కావాల్సి న ముడిసరుకును కొనకుండా ప్లాంట్ నడుస్తుందా? మోసపూరితంగా ప్యాకే జీ ప్రకటించి రాష్ట్ర ప్రజలను, కార్మికులను మభ్య పెడుతున్నారు. కావాలనే కేంద్ర ప్రభుత్వం ఈ తప్పుడు నిర్ణయం చేసింది. రాష్ట్రంలోని ముడి ఇనుప ఖనిజాన్ని విశాఖ స్టీల్ ప్లాంట్కు కేటాయించే బాధ్యత ముఖ్యమంత్రి గారిదే. ప్లాంట్ నడపడానికి అవసరమైన నిధులు కేంద్రం నుండి తీసుకురా వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా, ప్లాంట్కు గనులు కేటాయించాలని. అమలుకు ప్రజలు, ఉద్యోగ, కార్మిక, కర్షక సంఘా లన్నీ ఉద్యమం చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రధాన సమస్య సొంత గను లు లేకపో వడం. నాణ్యమైన స్టీల్ ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకివ్వరు అని ప్రశ్నించారు. సొంత గనులు ఉన్న ప్లాంటుకు టన్ను రూ. వెయ్యి లోపు ముడి ఇనుప ఖనిజం దొరుకుతుంది. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ మార్కెట్లో ఒక టన్ను రూ. 6 వేల నుండి రూ.8 వేల వరకు కొనాల్సి వస్తున్నది. ఈ భారం ప్లాంట్ను కుంగదీస్తుంది. దీని కి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఇవ్వా లని కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ప్లాంట్ నిర్మాణమే జరగని కార్పొరేట్ కంపెనీ అయిన ఆర్సిలార్ మిట్టల్కు గనులు ఇవ్వాలని కోరడం రాష్ట్ర ప్రజలను వంచించడమే. 32 మంది పోరాట వీరులు ప్రాణ త్యాగంతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ కాపాడుకునే బాధ్యత ప్రజలదే. గత నాలుగు సంవ త్సరాలుగా కార్మికులు, ప్రజలు పోరాటం వల్లనే విశాఖ స్టీల్ ప్లాంట్ నేటికీ ఒక్క శాతం కూడా ప్రైవేట్ కాకుండా నిలువరించారు. అదే స్ఫూర్తి ప్రదర్శి ద్దాం. విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడుకుందాం. విభజన హామీల ప్రకారం కడపలో ప్రభుత్వ స్టీల్ ప్లాంట్ నిర్మించాల్సిందే. అని కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు వెంకటనారాయణ ,ముత్తుజ, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎర్రిస్వామి ,తిరుమలేష్ , లక్ష్మీ నరసమ్మ,, పెద్దక్క రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ ,పెన్నా,నల్లప్ప, ఆటో యూనియన్ నాయకులు ఆదినారాయణ, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోలేపల్లి పర్యటనను అడ్డుకున్న పోలీసులు





మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోలేపల్లి పర్యటనను అడ్డుకుంటున్న పోలీసులు

అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పోలేపల్లి లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని శుక్రవారం పోలీసులు అడ్డుకున్నారు. అనంతపురం నుంచి బయలుదేరిన ఆయనను కనగానపల్లి మండలం దాదులూరు దాటిన తర్వాత ధర్మవరం డిఎస్పి, సీఐ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. శాంతి భద్రతల సమస్య దృష్ట్యా వెళ్లడానికి వీలు కాదని పోలీసులు స్పష్టం చేయగా వారితో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వాగ్వాదం చేశారు. తాను ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి వెళుతుంటే అడ్డుకోవడం దారుణమని వాపోయారు.

# నా అజెండా అనంతపురం అభివృద్ధి మాత్రమే : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

## - 40ఏళ్ల నుంచి వారు చేయలేని పనులు.. నేను చేసి చూపిస్తా - అనంతపురం నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా మారుస్తా - అర్బన్ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త

శిలాఫలకాల విషయంలో ఓ నేత చేసిన వ్యాఖ్యలకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎవరెవరో ఏవేవో మాట్లాడుతున్నారని నేను అవన్నీ పట్టించుకోనని, నా అజెండా అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 40 ఏళ్ల నుంచి వారు చేయలేని పనులు నేను చేసి చూపిస్తానంటూ దగ్గుపాటి వ్యా ఖ్యానించారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 7మందికి 9లక్షల 50వేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఇప్పటివరకు 78 లక్షల రూపాయలు సీఎంఆర్ కింద సాయం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తామిచ్చిన హామీల్లో మొదటి ఐదు సంతకాలు కీలకమైన వాటిపై చేసినట్టు వివరించారు. పింఛన్ల పెంపు, 16 వేలకు పైగా డీఎస్సీ పోస్టులు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి ఉన్నాయని చెప్పారు. పట్టణాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంద న్నారు. అసెంబ్లీలో తనకు రెండుసార్లు మాట్లాడే అవకాశం వచ్చిందని, నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న డంపింగ్ యార్డ్, ప్రొడక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గురించి మాట్లాడినట్లు వివరించారు. అక్టోబర్ రెండు లోపు డంపింగ్ యార్డ్‌ను క్లియర్ చేసి చూపిస్తామన్నారు. 88 కోట్లతో మరువవంక, నడిమివంక ప్రొటెక్షన్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలో మంజూరవుతుందని, ఆ పనులు కూడా ప్రారంబిస్తామన్నారు. గత 15ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ ఏడు నెలల్లోనే చేసి చూపిస్తున్నామన్నారు. రుద్రంపేట రోడ్డు పదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, తాను వచ్చిన ఆరు నెలల్లోనే రోడ్డు వేసినట్లు చెప్పారు. 40 కోట్లతో నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. అనంతపురం నగరాన్ని గతంలో పాలించిన నాయకులు 40 ఏళ్లుగా చేయని వాటిని నేను చేసి చూపిస్తానన్నారు. అనంతపురం నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్‌గా మార్చడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ స్థలా లు, ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని.. ఆక్రమిం చిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకొని పార్కు లు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు నిర్మిస్తామని ఎమ్మె ల్యే దగ్గుబాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి సైఫుద్దీన్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, టీడీపి నాయకులు డాక్టర్ హరి, మహిళా నాయకురాలు శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులతో కలిసి హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

## - గంగంపల్లి తాండాలో సీసీ రోడ్ల పరిశీలన, వీధి లైట్ల ప్రారంభం - గిరిజన మహిళల సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన ఎమ్మెల్యే సునీత - హోలీ రోజు మాకు వెలుగులు వచ్చాయన్న గిరిజనులు



గిరిజనులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సిమెంట్‌రోడ్ల పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత



వీధి దీపాలను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, మార్చి 14 ప్రభాతవార్త

గిరిజనుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి తండాలో 50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె పరిశీలించారు. ముందుగా హోలీ రోజున ఎమ్మెల్యే సునీత గ్రామానికి రావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ల పరిశీలిం చి.. పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించా రు. ఆ తర్వాత తండాలోని వీధుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వీధి దీపాలను ప్రారంభించారు. హోలీ పండుగ కావడంతో గిరిజన మహిళ లతో కలసి వారి సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. హోలీ రోజు మా గ్రామానికి వెలు గులు వచ్చాయని ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక.. గిరిజన తాండాల్లో పెద్ద ఎత్తున అభి వృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు. గిరిజనులకు అన్ని విధాలుగా ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. హోలీ రోజు ఇలా వారి సాంప్రదాయాలతో పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు..

# సిద్ధరాంపురం గ్రామమేమైనా పాకిస్తాన్‌లో ఉందా ?

## అందుకు ప్రత్యేక వీసాలు కావాలా. రాప్తాడు సిఐ .గుండీలు విప్పి రా కొట్లాడదామని పిలుస్తాడు. నువ్వు సీఐవా రౌడీవా ? - నియోజకవర్గ రైతుల సమస్యలపై రాజీ పడను జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధం.రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



దెబ్బలు తిన్న యువకుడు గాయాలను చూపుతున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 14 ప్రభాతవార్త :

అనంత జిల్లా, రాప్తాడు నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామంలో కురుబ బాలన్న అనే యువకుడిని టిడిపికి చెందిన వారు కట్టెలతో దాడి చేస్తే పరామర్శిం చడానికి వెళ్లాలంటే కూడా అనుమతులు ఇవ్వడం లేదు. సిద్ధరాం పురం గ్రామమేమైనా పాకిస్తాన్‌లో ఉందా. అందుకు ప్రత్యేక వీసాలు కావాలా? అని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, వైసిపి సమన్వ యకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అనంతపురం నగర శివారులోని తన నివాసంలో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాప్తాడు నియోజ కవర్గంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడడానికి, బాధితుల నుపరా మర్శించడానికి వెళ్లేందుకు గ్రామాల పర్యటనకు కూడా పోలీసులు అనుమతులు ఇచ్చే పరిస్థితులు లేవు. దేశ పౌరుడిగా రాజ్యాంగం నాకు కల్పించిన హక్కులను కాపాడడానికి చట్టబద్ధత కల్గిన పోలీస్ వ్యవస్థ చర్యలు తీసుకోవాలి. పోలీసులు తక్కువ ఉన్నారు...24 గంటల ముందు మాకు సమాచారం ఇవ్వాలి...ఎస్ఐ రిలీవ్ అయ్యాడు.సీఐ లీవ్‌లో ఉన్నారం టూ ఉమ్మడి జిల్లా పోలీసు యంత్రాంగం కుంటి సాకులు చెబుతోంది. రాప్తాడుకు ప్రత్యేక రాజ్యాంగం రాస్తున్న పరిటాల సునీత. ఖాకీ చొక్కాల వెనుక ఉండి నడిపిస్తున్నారు.పోలేపల్లి గ్రామంలోలక్ష్మీనరసిం హస్వామి ఆలయ వార్షికోత్సవానికి రావాలని గ్రామస్తులు ఇంటికి వచ్చి కోరడం, అదే గ్రామానికి చెందిన తమ పార్టీ కార్యకర్త తలారి రాజు ఇటీవల అనుమాన స్పదంగా మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి, నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తుంటే దాదు లూరు గ్రామం వద్ద డీఎస్పి, సిఐ, ఎస్ఐలు వచ్చి అడ్డుకుని బందోబస్తు ఇవ్వలేమని పర్యటన వాయిదా వేసుకోవాలంటూ చెప్పారు. ఆ గ్రామంలో ఏమైనా యుద్ధవాతావరణం ఉందా. గ్రామస్తులందరూ పండుగ చేసుకుం టున్నారు. అలాంటి చోటుకు వెళ్లనీయకుండా గంటకు పైగా హైవేపై అడ్డుకుని వెనక్కు పంపారు. పైగా ఎంఎల్ఎ పరిటాల సునీత ఆ గ్రామానికి వస్తున్నారని చెప్పారు. పోనీ సిద్ధరాంపురం గ్రామంలో తమ పార్టీ కార్యకర్త కురుబ బాలన్నునుపరా మర్శించేందుకు అనుమతి ఇచ్చిన పోలీసులు కాసేప టికే అక్కడికి కూడా పరిటాల సునీత వస్తున్నారు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటుందని అనుమతి నిరాకరించారు. ఖాకీ బట్టలు వేసుకున్న పోలీసులు ప్రజల కోసం పని చేస్తున్నారా? లేదంటే పరిటాల సునీత కోసం పని చేస్తు న్నారా,రాజ్యాంగబద్ధంగా లా అండ్ ఆర్డర్ కోసం పని చేస్తున్నారా లేదంటే తెలుగుదేశం పార్టీని బలపరిచేందుకు పని చేస్తున్నారా,రామగిరి ఎస్ఐగా పని చేస్తున్న సుధాకర్‌యాదవ్ పోలేపల్లికి వస్తే పెద్దపెద్ద గొడవలు అవుతాయని చెబుతున్నారు.పోలీసులు ఉండేది ఎందుకు?. ఆయన టిడిపి ఏజెంటుగా పని చేస్తున్నారా?. ఊరిలో లేని సమ స్యను సృష్టిస్తూ పోలీసు వ్యవస్థను తప్పుదారి పట్టిస్తున్నాడు. వాస్తవానికి ఆ గ్రామంలో టిడిపి వాళ్లకు లేని ఉద్దేశాలను ఎస్ఐ కల్పిస్తూ డిఎస్పిని తప్పుదారి పట్టిస్తున్నా డు.సుధాకర్ యాదవ్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడు. గంతిమర్రి ఎస్సిలను 15 రోజులుగా రోజూ స్టేషన్ వద్దకు పిలిపించుకుని వారితో ఉదయం నుంచి స్టేషన్‌లో పని చేయించు కుని సాయంత్రం పంపుతున్నాడు. భూ వివాదంలో అన్నదమ్ములు రాజీ అవుతా మని చెబితే అలా రాజీ కాకూడదని బెదిరిస్తు న్నాడు. ఆయనే సెటిల్‌మెంట్ చేయాలా?. గాదికుం టలో ఎస్సీల భూమిని టిడిపి వాళ్లు అక్రమించుకుని ఆస్తులను ధ్వంసం చేసినా వారిని ఏమీ పట్టించుకోకుండా బాధితులను స్టేషన్‌కు పిలిపించి వార్నింగ్ ఇస్తున్నాడు. మాదాపురం దూదేకుల కులానికి చెందిన ఓ వ్యక్తి భూమి విషయంలో బాధితుడినే బెదిరిస్తున్నాడు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్‌కు వెళ్తే అగౌరవంగామాట్లాడుతున్నారు. కిందన కూర్చోమని చెబుతావా? సుధాకర్ యాదవ్...మీ నాయన జాగీరా? రామగిరి పోలీస్‌స్టేషన్. పరిటాల సునీత నీకు ఎంఎల్ఎ టికెట్ ఇప్పిస్తుందనిఅనుకుంటున్నావా?. ఈయనకు గుంతకల్‌లో టిడిపి టికెట్ కావాలంట. పరిటాల సునీతకు ఊడిగం చేస్తేటికెట్ఇప్పిస్తుందంట. కొండాపురంలోనూ బీసీ యువకుడిని భూమి విషయంలో ఇబ్బంది పెడుతు న్నాడు. మండలంలో లా అండ్ ఆర్డర్‌ను సంక నాకిచ్చినవ్యక్తి సుధాకర్‌యాదవ్. అలాంటివ్యక్తి మాటల నుఉన్న తాధికారులు వింటున్నారు. ఆత్మకూరు మండలం సిద్ధరాంపు రంలో కులాల కు అతీతంగా హంద్రినివా లైనింగ్ పనులు జరగకుండా అడ్డుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్రకుమార్, ఆత్మకూరు ఎంపీపీ హేమలత, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, లాయర్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో ఎమ్మెల్యేలు నేతలు

## - తాడపత్రిలో జేసి అస్మిత్‌రెడ్డి, జెసి ప్రభాకర్‌రెడ్డి హల్చల్ - అనంతపురంలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత హోలీ సంబరాలు





సంబరాల అనంతరం జీప్‌లో హోలీ విహరిస్తూ అభిమానులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి



చిన్నారులతో హోలీ సంబరాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్తబ్యూరో

అనంతపూర్ జిల్లాలో శుక్రవారం హోలీ పండుగ సంబరాల్లో ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పాల్గొనడం విశేషం. సంతోషంగా కుటుంబ సభ్యులతో, తమ అభిమానుల నడుమ హోలీ సంబరాలు జరుపుకున్నారు. తాడపత్రి ఎమ్మెల్యే జె.సి.అశ్విత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి తాడపత్రి పట్టణంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఒకే వాహనంలో జేసీ అస్మిత్‌రెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డి కూర్చుని రంగు బట్టలతో పట్టణంలో కలితిరగడం విశేషం. అదేవిధంగా జెసి ప్రభాకర్ రెడ్డి,జెసి అశ్విత్‌రెడ్డిలు తమ అభిమానులతో కలిసి డాన్సులు చేశారు. అలాగే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత, ధర్మారం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు ప్రత్యేకంగా అనంతపురంలో తమ కుటుంబ సభ్యులతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి తండాలో గిరిజన దుస్తులు ధరించి ఎమ్మెల్యే పరిటాల సునీత గిరిజనులతో కలిసి హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.